క్లుప్తంగా

మల్లేశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్యే



మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి: పాలతల శైవ క్షేత్రంలో శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానంలోని మల్లేశ్వరస్వామి, పార్వతిదేవి అమ్మవార్లకు శనివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా మల్లేశ్వరస్వామికి వేదపండితుల ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి, పూజలు చేశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అంతా మంచి జరిగి భారీ మోజార్టీతో గెలుపొందాలని ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

నేడు ఆదిశంకరాచార్యుల జయంతి

కడప కల్చరల్ : జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని ఆదివారం స్థానిక ఆకులవీధి శ్రీ రాజరాజేశ్వరీ ఆలయప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు శ్రీ బిట్రా పట్టాభిరామయ్య భగవద్గీత సత్సంగం అధ్యక్షులు సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం పుష్పార్చన, సాయంత్రం 7 నుంచి ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తల ఉపన్యాసాలు ఉంటాయన్నా రు. వైఎస్సార్ జిల్లా ధార్మిక సంస్థల పరిరక్షణ సమితి అధ్యక్షులు పసుపులేటి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపన్యసిస్తారని తెలిపారు. అనంతరం ఆదిశంకరాచార్యుల వేషధారణ పోటీలో పాల్గొన్న చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు.

యువత బాధ్యతగా జీవించాలి



సర్టిఫికెట్లు అందుకున్న యువతీ యువకులతో నిర్వాహకులు

కడప కల్చరల్ : నేటి యువత బాధ్యత కలిగి జీవించాలని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ యేసు వరప్రసాద్, రిటైర్డ్ హెడ్మాస్టర్ పాపిరెడ్డి అన్నారు. శనివారం నగర శివార్లలోని రామాంజనేయపురంలో ఉన్న పాస్టరల్ సెంటర్‌లో రెండు రోజులుగా కడప మేత్రాసన కథోలిక యువకులకు వివాహ వ్యవస్థపైన శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ యువతీ యువకులు తమ భాగస్వామిని ఎన్నుకోవడంలో మంచి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. మంచి కుటుంబ నిర్మాణం కోసం యువత కృషి చేయాలని చెప్పారు. తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలు కలిగి జీవించాలన్నారు. భార్యాభర్తలు ఆదర్శవంతమైన ఆత్మీయ జీవన విధానం కలిగి ఉండాలని బోధించారు. అనంతరం అన్నమయ్య ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ సత్యం, మాసాపేట విచారణ గురువు దేవ సహాయం, సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ లక్కినేని మరియదాస్‌లు మాట్లాడుతూ క్రైస్తవ యువత ఇతరులకు ఆదర్శంగా జీవించాలన్నారు. అనంతరం దివాకర్ పూజను నిర్వహించి శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో యువతను పాస్టరల్ నిర్మల, సహాయ గురువు సిస్టర్ నిర్మల ఉత్సాహపరిచారు, కార్యక్రమంలో ఫాదర్ లారెన్స్, ప్రభాకర్ విలియమ్స్, కస్పరాజు శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్, జ్యోతి జార్జి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీని ఆదరించండి



ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మా రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, చీర్ల సురేష్‌యాదవ్ తదితరులు

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించారని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి , ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అన్నారు. శనివారం వారు చెన్నూరులో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ఏ ఏ సంక్షేమ పథకాలు వర్తించాయో, వాటి వల్ల ఆ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యే పోచమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అల్లి ఆవుల నవనీశ్వర్ రెడ్డి, శ్రీరామ్మూర్తి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సీతారాం, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– స్థానిక కేఓఆర్ కాలనీలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్ర ఓబుల్ రెడ్డి(చిన్న బాబు) ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు.



చెమ్మమియ్యాపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న భగత్ సింగ్ పార్కు



సుందరంగా రూపుదిద్దుకున్న రాజీవ్ పార్క్



ప్రత్యేక ఆకర్షణగా కడప కోటిరెడ్డి సర్కిల్

కడప నగరానికి కొత్తకళ

కడప కార్పొరేషన్: టీడీపీ హయాంలో కడప నగరాభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ఆ తర్వాత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి ఊపందుకుంది. ఈ క్రమంలో వైఎస్ఆర్ కడప జిల్లాతో పాటు కడప నగరం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది.

– కడప నగరంలోని ఎర్రముక్కపల్లె- రైల్వేస్టేషన్, మహావీర్ సర్కిల్- రిమ్స్ అండర్ బ్రిడ్జి, గోకుల్ సర్కిల్-క్రిష్ణా సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్- వై జంక్షన్, అన్నమయ్య జంక్షన్- క్రిష్ణా సర్కిల్, దేవునికడప రోడ్డు, మాసాపేట- మాచుపల్లె రోడ్ వంటి ఏడు రహదారులను విస్తరించారు. రోడ్లను ఏర్పాటు చేశారు.

– డా. బీఆర్ అంబేడ్కర్, అన్నమయ్య, శ్రీక్రిష్ణదేవరాయలు నూతన విగ్రహాలను పెద్దగా ఏర్పాటు చేసి ఆయా జంక్షన్‌లను అందంగా తీర్చిదిద్దారు. వై జంక్షన్, మాసాపేట కూడలి, అల్మాస్‌పేట కూడలి, మాచుపల్లె కూడలి, ఏడురోడ్ల కూడలి, కోటిరెడ్డి సర్కిల్‌లు సర్వాంగ సుందరంగా తయారయ్యాయి.

– రాజీవ్ పార్కు, భగత్ సింగ్ పార్కు, ఈట్ స్ట్రీట్, జర్నలిస్టు కాలనీ పార్కు, అక్కాయపల్లె పార్కులు పచ్చదనంతో ఆహ్లాదం పంచుతున్నాయి.

– వరదనీటిని బయటికి పంపేందుకు స్టామ్ వాటర్ డ్రైన్స్ పూర్తయ్యాయి. బుగ్గవంక రక్షణ గోడ పూర్తయి దాని చుట్టూ 40 అడుగుల అప్రోచ్ రోడ్లు నిర్మితమవుతున్నాయి. సుమారు రూ.2400కోట్లతో నగరంలో జరుగుతున్న పనులు అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయి.



కడప నగరంలోని చెమ్ముమియ్యాపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద నిర్మించిన ఈట్ స్ట్రీట్



నగరంలో ఆకట్టుకుంటున్న విద్యుత్ స్తంభాలు



రాజీవ్ మార్గ్‌లో నిర్మించిన విశ్వకవి వేమన కూడలి



విశాలంగా రూపుదిద్దుకున్న రాజీవ్ మార్గ్



అక్కాయపల్లె ప్లాజా వద్ద విస్తారంగా ఏర్పాటుచేసిన రోడ్డు



కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

కమలాపురం: కమలాపురం నియోజకవర్గంలో 251 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, ఈ పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లతో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు ఆర్ఓ గణేష్ కుమార్ తెలిపారు. మిగిలిన కేంద్రాల్లో వీడియో గ్రఫీ జరుగుతుందన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్థానిక గురుకుల పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఎన్నికల సామాగ్రి 12వ తేదీన సిబ్బందికి పంపిణీ చేస్తామన్నారు. 13న జరిగే ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు ఆర్ఓ వివరించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చన్నారు. ఓటర్లకు మందు, బహుమతులు, నగదు పంపిణీ చేస్తే తమకు ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని వివరించారు. ఎన్నికల ప్రచారానికి సమయం ముగిసిందని, ఇకపై ప్రచారం చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎక్కడే గాని పార్టీల జెండాలు, ప్రచార పత్రాలు కనిపించవద్దన్నారు. నియోజకవర్గంలోని 27 రూట్లలో 251 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆర్ఓ వివరించారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్ఓ గణేష్‌కుమార్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం



సుధాకర్, నోడల్ ఆఫీసర్

కమలాపురం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని నియోజకవర్గ నోడల్ ఆఫీసర్, డీఎస్పీ ఎన్. సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యాత్మక కేంద్రాలపై గట్టి నిఘా పెట్టామని, ఇప్పటికే గ్రామాల్లో స్పెషల్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించామన్నారు. ఘర్షణలకు దిగుతారనే వారిని గుర్తించి బైండోవర్లు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

కడప కార్పొరేషన్ : దూదేకుల సామాజిక వర్గాల సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలబడాలని దూదేకుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. 45 రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాలు తిరిగి చివరిగా కడప నగరం అలంఖాన్‌పల్లెలో వారు తమ యాత్రను ముగించారు. శనివారం ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడారు. స్కూల్ పిల్లల టీసీలలో హిందూ దూదేకుల కాకుండా ముస్లిం దూదేకులుగా పరిగణించాలని సర్కులర్ ఇచ్చిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర చరిత్ర లో బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు, 56 మందికి చైర్మన్, 672 మందికి రాష్ట్ర డైరెక్టర్ పదవులను ఇచ్చి అధికారం పంచిన సామాజిక విప్లవకారుడన్నారు. దూదేకులకు రెండు రాష్ట్ర చైర్మన్లు, రెండు మునిసిపల్ చైర్మన్లు ఒక మేయర్ పదవిని అందించడమే కాకుండా అనేకమందికి రాష్ట్ర, జిల్లా స్థాయి డైరెక్టర్లను చేసిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమన్నారు. మనమందరం వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాల్సిన బాధ్యత మనపైన ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ రసూల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకేసుల బాదుల్లా, జిల్లా అధ్యక్షులు పెద్దన్న, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్ సుబాన్, మత గురువు మహ్మద్ అబ్దుల్లా, అబూబాకర్, సికిందర్, ఉస్సేన్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న దూదేకుల సంఘం నాయకులు

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

– జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కమలాపురం : ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. శనివారం ఆయన మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన దేవరాజుపల్లె, కోగటం, కంచన్నగారిపల్లె గ్రామాలను సందర్శించారు. ప్రజలతో మాట్లాడారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసుకోవడానికి పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలు ఎవరి ప్రలోభాలకు, బెదిరింపులకు భయపడవద్దని పోలీసులు ప్రజలకు అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఎవరైనా బెదిరింపులు పాల్పడితే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్ఐ హృషి కేశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన...

వీరపునాయునిపల్లె: ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అన్నారు. శనివారం మండలంలోని ఉరుటూరు గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎవరైనా భయాందోళనకు గురిచేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. స్థానిక ఎస్ఐ వెంకటరెడ్డి ఆయన వెంట ఉన్నారు.



కమలాపురం: కోగటం గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని చెప్పండి

– గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్

కడప కార్పొరేషన్ : గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు మీ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులకు ఫోన్ చేసి మీ మీ నియోజకవర్గంలో ఉన్న పార్లమెంట్, శాసనసభ వైఎస్సార్ సీపీ అభ్యర్థుల గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని సూచించాలని గల్ఫ్ కన్వీనర్ బీహెచ్ ఇలియాస్, గల్ఫ్ టీం కోరింది. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సమస్యలపై ఎటువంటి హామీ ఇవ్వక పోయినా మంచి మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితే గల్ఫ్ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు. తమ పార్టీ 2014 నుంచి 2019 వరకు అధికారంలో లేకపోయినా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మా సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించారన్నారు. కార్యక్రమంలో కువైట్ కో కన్వీనర్ షా హుస్సేన్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గజ్జల నరసారెడ్డి, అన్సర్ బాషా, బాబు భాయ్, షేక్ గయాజ్, షరీఫ్, ఫారూఖ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీహెచ్ ఇలియాస్

కడపలో 'క్విక్ రెస్పాన్స్ టీమ్స్'

– కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్ సూచన

కడప అర్బన్: డీఎస్పీ ఎం.డి షరీఫ్ శనివారం రాత్రి 'క్విక్ రెస్పాన్స్ టీం'లను ప్రారంభించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే క్షణాల్లో చేరుకుని అసాంఘిక శక్తులను కట్టడి చేసేలా ప్రత్యేక టీంలను రంగంలోకి దించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కడప నగరంలో 144 సెక్షన్ అమలులో వున్నందున ఎవరూ అనవసరంగా గుంపులుగా తిరగవద్దని హెచ్చరించారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కడప నగరంలోని సీఐలు, ఎస్ఐలు, క్విక్ రెస్పాన్స్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.



సీఐలు, ఎస్ఐలకు సూచనలు ఇస్తున్న కడప డీఎస్పీ ఎం.డి షరీఫ్

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు సీహెచ్ వినోద్‌కుమార్ కోరారు. శనివారం స్థానిక బుడ్డాయపల్లెలో వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డమ్మీ బ్యాలెట్ బాక్సులతో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా అంజద్ బాషను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీహెచ్ వినోద్‌కుమార్

యువతకు ఉపాధి కల్పించడమే సీఎం లక్ష్యం

– ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం: అనేక పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి కల్పించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ స్టేట్ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 150 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. శనివారం దర్గా కాంప్లెక్స్‌లోని ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కొప్పర్తిలో డిక్సన్ తదితర పరిశ్రమలను నెలకొల్పి వందల సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ప్రజలందరూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, టౌన్ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, నూర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న ఇస్మాయిల్

